

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట


బుధవారం 24 జనవరి 2024


## ప్రభుత్వ భూములను కాపాడాలి..!

### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



వివరాలు 8లో

## ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా పత్రికలు

### సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



వివరాలు 5లో

## అభివృద్ధే... లక్ష్యంగా పనిచేస్తా..!

: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ...



అందోల్ మేజర్ న్యూస్ : అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర రాజనర్సింహ అన్నారు. మంగళవారం జోగిపేటలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా జోగిపేటలోని గుమాస్తా సంఘం భవనాన్ని పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న భవనానికి అప్పట్లో మీరే నిధులిచ్చారని, నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకారం అందించాలని సంఘం సభ్యులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం ఎస్ఎస్కే సమాజ్ (పట్కరి) ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు హజరై వారినుద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ హాయంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, ఇక నుంచి మనందరికి మంచి రోజులు మొదలయ్యాయన్నారు. ఎస్ఎస్కే సమాజ్ సంఘానికి సంబంధించి ఫ్లోరింగ్, కిచెన్ షెడ్, సీసీ రోడ్డు పనులకు నిధులను మంజూరు చేయించి, ఆరు మాసాల్లో పనులను పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. దీంతో సంఘం అధ్యక్షుడు నందకుమార్ హర్షం వ్యక్తం చేశారు.అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కౌన్సిలర్లు ఎస్.సురేందర్‌గౌడ్, ఎ.చిట్టిబాబు, రంగ సురేష్, డి.శంకర్, పి.రేఖ ప్రవీణ్, హరికృష్ణాగౌడ్, నాగరాజ్, చందర్, దుర్గేష్, మాజీ ఎంపీటీసీ డి.జీ.వెంకటేశం, మెదక్ జడ్పీ కొ అప్షన్ యూసుఫ్, టేక్మాల్ రైసస మాజీ అధ్యక్షుడు శ్రీధర చారీ, నాయకులు శ్రీనివాస్, రవి, రాములు, కృష్ణ, గుమాస్తా సంఘం డైరెక్టర్‌లు మాసగొని లక్ష్మణ్, రాములు, మల్లేశం, కృష్ణ, ఆనంద్, నాగరాజ్, నాయకులు గోపి, కుమార్, మనోహర్, భాస్కర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు. గుమస్తా సంగం అధ్యక్షుడు డాకూరి శంకరయ్య, ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులు ఆకుల నవాజ్, దుర్గయ్య, కొశాధికారి నర్సింలు, ఎఎస్కే సమాజ్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు జగన్నాథం, చందర్, అధ్యక్షుడు నాగరాజ్, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, కొశాధికారి నందులు మంత్రికి శాలువాను కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు.

## నిబంధనలు అతిక్రమించిన... క్రషర్లపై చర్యలు తప్పవు..!





- లక్డారం క్రషర్ల ఆగడాలపై జిల్లా అధికారుల కన్నెర్ర..!
- మంగళవారం క్రషర్లపై నీటిపారుదల శాఖ అధికారుల ఆకస్మికతనికి..!

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; పటాన్ చెరు మండల పరిధి లక్డారం గ్రామంలో నిర్వహింపబడుతున్న క్రషర్లు నిబంధనలకు విరుద్ధంగా కుంటలను ఎఫ్.టి.ఎల్ ప్రాంతాలను ధ్వంసం చేస్తూ ఇష్ట రీతిన వ్యవహరిస్తున్నారంటూ లక్డారం గ్రామస్తుల నుండి ఫిర్యాదులు వస్తున్నాయంటూ నీటిపారుదల శాఖ అధికారులు మంగళవారం లక్డారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న క్రషర్లపై లక్డారం గ్రామస్తులు ఫిర్యాదు చేసిన ప్రాంతాలను ఆకస్మిక తనిఖీ చేసి ఎఫ్.టి.ఎల్ ప్రాంతాలను గుర్తించారు.శ్రీరామ స్టోన్ క్రషర్,ఎస్సార్ మైనింగ్ సంస్థలు ఎఫ్.టి.ఎల్ ప్రాంతాలను ధ్వంసం చేసినట్లు నిర్ధారించారు.

వివరాలు 2లో

## ఎస్సీ, ఎస్టీల గౌరవానికి భంగం కల్గించోద్దు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ ,మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షతన మెదక్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల అట్రాసిటీ చట్టం కు సంబంధించిన విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమిక్ష సమావేశం లో ఎం ఎల్ సి శేరి సుభాష్ రెడ్డి, ఎం ఎల్ సి యాదవరెడ్డి లతో కలెక్టర్ రాజర్షి షా హాజరయ్యారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు ప్రవేశ పెట్టిన నివేదికలను ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులు అయిన దళితుల పట్ల పోలీస్ అధికారులు, ఇతర శాఖల అధికారులు సున్నితంగా వ్యవహరించాలని, వారికి వ్యవస్థ పట్ల విశ్వాసం కలిగించేలా అధికారుల పనితీరు ఉండాలని పేర్కొన్నారు.

వివరాలు 2లో

## నిబంధనలు అతిక్రమించిన...

# క్రషర్లపై చర్యలు తప్పవు..!

- లక్దారం క్రషర్ల ఆగడాలపై జిల్లా అధికారుల కన్నెర్ర..!
- మంగళవారం క్రషర్లపై నీటిపారుదల శాఖ అధికారుల ఆకస్మికతనికి..!



*మొదటిపేజీ తరువాయి...*

ఈ సందర్భంగా నీటిపారుదల జిల్లా అధికారి ఈ.ఈ మధుసూదన్ రెడ్డి క్రషర్ల యాజమాన్యాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ నూతనంగా ఏర్పాటు చేస్తున్న కొన్ని క్రషర్లు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది అని అన్నారు.క్రషర్ల యాజమాన్యాలు నీటిపారుదల వ్యవస్థను ధ్వంసం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నీటిపారుదల శాఖ నిబంధనల ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.తనిఖీలలో ఎఫ్టిఎల్ ప్రాంతాలను ధ్వంసం చేసిన యాజమాన్యాలకు నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ తనిఖీలలో ఆయనతోపాటు డి.ఈ రామస్వామి,నీటిపారుదల శాఖ స్థానిక అధికారులు ఈ,ఈ దిలీప్,వర్క్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

**తనిఖీలపై హర్షం వ్యక్తం చేసిన చంద్రశేఖర్ గౌడ్.**

ఎన్నో ఏళ్లుగా లక్దారం గ్రామాన్ని పట్టిపీడిస్తున్న క్రషర్ల భూతానికి అధికారులు ముక్కుతాడు వేయడం చాలా సంతోషకరమని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా క్రషర్ల ఆగడాలపై ఒంటరి పోరాటం చేస్తున్నానని ఇన్ని సంవత్సరాలు స్పందించని అధికారులు ఇప్పుడు స్పందిస్తున్నారనీ అందుకు లక్దారం గ్రామస్తుల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.ఇదేరకంగా అన్ని శాఖల అధికారులు లక్దారం గ్రామ పరిధిలోని అన్ని క్రషర్ల ఆగడాలపై తనిఖీలు చేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న క్రషర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి.

### కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

జిల్లా పరిధిలో ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, ముఖ్యంగా లకడారం, కంది, నోవా పాన్, ముత్తంగి స్వీట్ హార్ట్ కార్నర్, రుద్రారం గీతం రోడ్, కవలం పేట్ మామిడిపల్లి ఎక్స్ రోడ్ తదితర ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపకుండా అవగాహన కల్పించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రహదారుల ఇంజనీరింగ్ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు. మానవ తప్పిదాలు, రోడ్డు బాగు లేక పోవడం,తదితర కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతూ మృత్యువాత పడుతుండడం భాధాకరమన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధలను పాటించేలా చూడాలని, అధికారులు కూడా బ్లాక్ స్పాట్ లుగా గుర్తించిన ప్రాంతాలలో రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్ , సూచిక బోర్డులు, బ్లింకర్స్ , అదర్ సైడ్ బోర్డ్స్ వంటివి ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డుపై, టర్నింగ్స్ వద్ద ఆక్రమణలను తొలగించాలని సూచించారు. జాతీయ రహదారికి ఇరువైపులా నిబంధనల మేరకు దారి ఉండాలన్నారు. రహదారి పక్కన గల డాబాల కు ఎంట్రీ, ఎగ్జిట్ అయ్యే విధంగా ఉండాలని,పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా పంచాయితీ సెక్రటరీలు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండాఅన్ని పెట్రో ల్ బంకుల విషయంలోనూ ఆయా నిబంధనలు పాటించేలా చూడాలనీ సివిల్ సప్లై అధికారులకు సూచించారు. జాతీయ రహదారిపై హోర్డింగ్స్ పెట్టకుండా నో హోర్డింగ్ జోన్ పెట్టాలని సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా ఆయా వర్గాల వారికి, అందరు స్టేక్ హోల్డర్స్ కు వర్క్ షాప్ నిర్వహించి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. హైవేపై ప్రమాదాలు జరిగినప్పుడు సమయానికి అంబులెన్స్ అందుబాటులో ఉండాలని, ప్రమాదానికి గురైన వారిని ఏ విధంగా ఆసుపత్రికి చేర్చాలన్న విషయమై 108 సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని డి ఎం అండ్ హెచ్ ఓ కు సూచించారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నేషనల్ హైవే రహదారులను శుభ్రం చేయించాలని డిపిఓ కు సూచించారు. జాతీయ రహదారి పక్కన ఎక్కడ కూడా ఎలాంటి చెత్త పడవేయకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు నివారించడంలో అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు.అంతకుముందు జిల్లా ఎస్పీ రూపేష్ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, ఆయా ఏరియాలో, ప్రమాదానికి గల కారణాలను పిపిటి ద్వారా వివరించి, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, నేషనల్ హైవే అథారిటీ పీడి,ఆయా అధికారులు, ఎల్ ఎన్ టి అధికారులు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్య, పంచాయితీ శాఖల అధికారులు, డిఆర్ఓ, ఆర్డీవోలు, ఆర్టీసీ ఆర్ ఎం,డి ఎం, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల గౌరవానికి భంగం కల్గించోద్దు..!

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

*మొదటిపేజీ తరువాయి...*

ప్రతి 3 నెలల కు ఒక సారి ఈ కమిటీ సమావేశం నిర్వహించాలని అన్నారు.ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ కేసులలో బాధితులకు అందవలసిన ఆర్థిక పరిహారం సకాలంలో అందించి వారికి సాంత్వన కలిగించేలా చూడాలని జిల్లా అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ లకి ఇతర సాధారణ కేసులలో వెళ్తున్న ప్రజల పట్ల సైతం పోలీస్ అధికారులు సున్నితంగా, సామరస్యంగా మెదిలేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో జిల్లా ఎస్పీ ని, ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి కోరారు.ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ సమాజం లో అందరూ ఒకటే అని ,ఎలాంటి వివక్ష లేకుండా సమాజం లో కలసి మెలసి జివించలన్నరు .

సమావేశం అనంతరం వారి వెంట వచ్చిన పలువురు సర్పంచుల సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఎమ్మెల్సీ శేరి కోరారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ బాల స్వామి, అదనపు కలెక్టర్ లు రమేష్, వెంకటేశ్వర్లు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, డీఎస్పీలు, విజిలెన్స్ కమిటీ సభ్యులు, తదితర అధికారులు ఉన్నారు.

# నీటి వనరులను పరి రక్షించాలి

### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలోని హెచ్ఎండిఏ పరిధిలో గల నీటి వనరులు ఆక్రమణలకు గురికాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నీటిపారుదల, హెచ్ఎండిఏ, మైన్స్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, పిసిబి, రెవిన్యూ, పంచాయితీ, హెచ్ఎండిఏ ఏరియా మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లతో నీటి వనరుల రక్షణ పై కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఎండిఏ పరిధిలోగల చెరువులు కుంటలు ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలన్నారు. ఆయా నీటి వనరుల సర్వే పూర్తి చేసి, బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ తదితరాలతో చెరువు పరిధిని ఫిక్స్ చేసి నోటిఫై చేయాలన్నారు. రెవిన్యూ శాఖ దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎలాంటి తప్పులు జరగరాదని, రెవిన్యూ సర్వే అధికారులు చెరువుల బౌండరీలు సరిగ్గా ఫిక్స్ చేయాలని సూచించారు. తప్పుడు సర్వే జరిగినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. చెరువులు ,శికం భూములు, కుంటలను కబ్జా కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని మిగతా ఏరియాలో ఉన్న చెరువులు ఇరిగేషన్ శాఖ ఆధీనంలో ఉండాలని, మున్సిపల్ ఏరియా చుట్టుపక్కల గల నీటి వనరులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎఫ్ టి ఎల్ , బఫర్ జోన్ ఫిక్స్ చేసి మ్యాప్స్ తయారు చేయాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, హెచ్ఎండిఏ ఈ ఈ, డి ఈలు, నీటిపారుదల శాఖ ఎస్ ఈ, ఈ ఈ, ఏడి మైన్స్, డిపిఓ, సంగారెడ్డి ఆర్ డి ఓ, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, పిసిబి ఈ ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## యువతరానికి స్ఫూర్తిదాత...

# నవతరానికి మార్గదర్శి నేతాజీ సుభాష్ చంద్రబోస్

### ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సుభాష్ చంద్ర బోస్ 127వ జయంతి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::భారత స్వాతంత్ర సంగ్రామ యోధుడు, యువతరానికి స్ఫూర్తిధాత, నవతరానికి మార్గదర్శి నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి ని అని అఖిల భారత యువజన సమాఖ్య హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ వద్ద బోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో సాయుధ పోరాటం ద్వారానే బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కోగలమని విశ్వసించిన మహోన్నతమైన వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1897 జనవరి 23న ఒడిస్సా లోని కటక్ నగరంలో జన్మించారు. సుభాష్ చంద్రబోస్ జీవిత మొత్తం దేశ స్వాతంత్రం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహాయోధుడని కొనియాడారు. బోస్ 11 సార్లు జైలు జీవితాన్ని అనుభవించారని, ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ప్రస్తుతం పాలకులు పేదలకు ఇస్తున్నటు వంటి హామీల అమలుపైన ఉద్యమాలు నిర్వహించాలని పిలువునిచ్చారు.నేటి యువతకు ఆదర్శప్రాయుడు.

# ‘శుభంకరి’నిర్మల్ చిత్రనీరాజనం





బైరోజు ‘శ్రీవిష్ణుశుభంకరి’ సైదాబాద్ జీనియస్ గ్రామర్ స్కూల్లో ఆరవ తరగతి చదువుంది.బాలరాముడి పట్టాభిషేకం వేళ చిన్నారి శ్రీరామునికి అందించిన చిత్రనీరాజనం ఇది!నిర్మల్ శిల్పకారుడు,తెలంగాణతల్లి రూపశిల్పి బీవీఆర్ చారి ముద్దుబిడ్డ శుభంకరి.నిర్మల్ శిల్పకారుల,చిత్రకారుల వారసత్వాన్ని పూవుపుట్టగానే పరిమళిస్తుందనే నానుడిని బేబి శుభంకరిరుజువుచేస్తుంది. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# న్యుమోనియా ఉప్పెనను అరికట్టడానికి చురుకైన చర్యలు

హైదరాబాద్ మేజర్ న్యూస్: హైదరాబాద్లో న్యుమోనియా కేసుల భయంకరమైన పెరుగుదలపై అంకుర హాస్పిటల్ ఫర్ విమెన్, చిల్డ్రన్ అత్యవసరంగా స్పందిస్తోంది, వేగవంతమైన చర్యలు మరియు సమాజ సహకారం యొక్క ఆవశ్యకతను నొక్కి చెబుతోంది. శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను అర్థం చేసుకోవడం, నిర్వహించడం మరియు నివారించడం వంటి కీలకమైన అవసరాన్ని అంకుర హాస్పిటల్లోని సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ మరియు పల్మోనాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ జక్కా నొక్కి చెప్పారు హైదరాబాద్లో ఇటీవల న్యుమోనియా కేసుల పెరుగుదలను డాక్టర్ శ్రీనివాస్ గమనించారు, న్యుమోనియా, తీవ్రమైన శ్వాసకోశ వ్యాధి, బ్యాక్టీరియా, వైరస్లు లేదా ఫంగస్ వల్ల వచ్చే ఇన్ఫెక్షన్ల వలన సంభవించవచ్చు. శ్వాసకోశ వైఫల్యంతో సహా సమస్యలను నివారించడానికి సకాలంలో రోగ నిర్ధారణ మరియు చికిత్స అవసరం, అని డాక్టర్ శ్రీనివాస్ చెప్పారు.



శ్వాసకోశ ఆరోగ్యాన్ని రక్షించడంలో నివారణ చర్యలు కీలక పాత్ర పోషిస్తా యి. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మంచి పరిశు భ్రతను పాటించాలని, తాజా వ్యాక్సినేషన్లను నిర్వహి ంచాలని, ధూమపానం కు దూరంగా ఉండటం , శ్వాస సంబంధిత మర్యాదలను పాటించాలని సిఫార్సు చేస్తున్నారు. ఆరోగ్య మౌలిక సదుపా యాలను బలోపేతం చేయడం, మందుల లభ్యతను నిర్ధారించడం, ప్రజల్లో అవగాహన పెంచడం మరియు టీకా ప్రచారాలను అమలు చేయడం వంటి బహుముఖ విధానాన్ని ఆయన సమర్థిం చారు. విద్య మరియు అవగాహన ప్రచారాల ద్వారా కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ చాలా ముఖ్యమైనది. తరచుగా ఆరోగ్య పరీక్షలు , ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు న్యుమోనియా గురించి ఖచ్చితమైన సమాచారాన్ని ప్రోత్సహించడం వలన దాని ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు అని డాక్టర్ శ్రీనివాస్ చెప్పారు. న్యుమోనియా కేసుల పెరుగుదల శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను పరిష్కరించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతుంది. అవగాహన పెంచడం, ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం మరియు నివారణ వ్యూహాలను అనుసరించడం ద్వారా, మనం ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రయత్నించవచ్చు మరియు న్యుమోనియా అంటువ్యాధుల ప్రభావాన్ని తగ్గించవచ్చు. అని ఆయన వెల్లడించారు .

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: వికసిత్ భారత్ సంకల్ప యాత్ర శ్రీ భారత ప్రధాని నరేంద్ర మోడీజీ గారి ప్రభుత్వం పదేళ్ల పాలన కాలంలో, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన, ఉజ్వల యోజన, జీరో అకౌంట్, ముద్ర యోజన, ప్రధానమంత్రి అటల్ పింఛన్ యోజన, ప్రధానమంత్రి , ప్రజలకు వివరించే , ప్రజల ప్రజలచే అప్లై చేపించే విధంగా కార్యక్రమాన్ని. ఈరోజు ఐఎస్ సదన్ డివిజన్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి గారు★ పాల్గొని ప్రధానమంత్రి వీధి వ్యాపారస్తుల అర్హులైన వారికి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల దగ్గరికి వచ్చి అప్లై చేసే విధంగా వికాస్ భారత్ యాత్ర ముఖ్య ఉద్దేశం. ఈ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీపీఓ రత్నమాల,మెడికల్ ఆఫీసర్ బర్జిస్ ఉన్నిసా,మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్ జి,భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కన్వీనర్ నిరంజన్ యాదవ్,భాగ్యనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జమాల్పూర్ చంద్రశేఖర్,అమర్నాథ్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు గిరిధర్ రెడ్డి,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సామాజిక చైతన్యం కవిత్వానికి ముఖ్యం

## ప్రముఖ కవి కందుకూరి శ్రీరాములు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సామాజిక చైతన్యం కవిత్వానికి ముఖ్యమని ప్రముఖ కవి కందుకూరి శ్రీరాములు అన్నారు. నిరంతర సాధన తో శిల్ప నైపుణ్యాన్ని సముపార్జించుకొని కవిత్వానికి పదును పెట్టుకోవాలని నవకవులకు సూచించారు. తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న ప్రఖ్యాత కవులు, విమర్శకులు, పరిశోధకుల ప్రసంగపరంపర 'నేను నా రచనలు' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పరిషత్తు లోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో మంగళవారం ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన ఏర్పాటైన సభలో కందుకూరి శ్రీరాములు మాట్లాడుతూ బాల్యంలో ఇందూరు భారతి సభ్యుడు బెడిదె రాజేశ్వర్ సాహిత్యా భిరుచిని కలిగించారని, కవిత్వంలో ముందడుగు వేసే విధంగా డాక్టర్ నందిని సిద్ధారెడ్డి ప్రోత్సహించారని, డాక్టర్ సి నారాయణ రెడ్డి తమ పాఠాలతో పరవశింప చేసి సాహిత్యం పై అభినివేశం పెంచారని, మొక్కకు నీరు పోసినట్టు తనలోని కవిత్వాన్ని కే శివారెడ్డి వికసింప చేశారని గుర్తు చేసుకున్నారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాం చేస్తూ సిద్దిపేట జిల్లా రావు రూకలలో 1951 వ సంవత్సరంలో జన్మించిన కందుకూరి శ్రీరాములు ఆధునిక తెలుగు కవుల్లో అగ్రశ్రేణి కి చెందిన వారని, పలు ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్నారని తెలిపారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతో పన్యాసం చేస్తూ కందుకూరి శ్రీరాములు తెలుగు అధ్యాపకునిగా విద్యార్థుల్లో సాహిత్యాభిరుచి పెంపొందిస్తూనే తనదైన సృ‌జన శక్తితో 10 కవితా సంపుటాలు వెలువరించారని, విమర్శ కులుగా రాణించారని తెలిపారు. ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఏ. సిల్మానాయక్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

# పుస్తకావిష్కరణ



సాహితీకోకిల సుస్వర వైష్ణవి డా.సుందరవల్లి శ్రీదేవి రచయిత్రి గాయని రచించిన ‘ యుగధర్మాలు పరిణామాలు’ పుస్తకాన్ని త్యాగరాయగానసభలో ఆవిష్కరించారు.కళానిలయం సంస్థ ఏ.సురేందర్,పుష్పలతలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.పద్మశ్రీ కొలకలూరి ఇనాక్,కసిరెడ్డి వెంకటరెడ్డి, డా.రమాప్రభలు అతిథులుగా పాల్గొన్నారు.సంగీత సాహిత్యరత్న బిరుదును డా.సుందరవల్లి శ్రీదేవికి,వినూత్న గాయక శిరోమణి బిరుదును డా.దీక్షితులుసుబ్రహ్మణ్యం బిరుదును ప్రదానం చేసారు.వీరిచే భక్తిసంగీత గానలహరి నిర్వహిచారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం ఎంపిటిసి లావణ్య నరేష్, వార్డ్ సభ్యులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను జిన్నారం గ్రామ నాయకులు ఘనంగా నిర్వహించారు. లావణ్య నరేష్ మాట్లాడుతూ నేతాజీ దేశానికి చేసిన సేవలు గుర్తు చేశారు ప్రపంచంలో పుట్టుక తప్ప మరణం ఎరుగని మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు బ్రిటిష్ వారిని తన సైనిక బలంతో చెమటలు పట్టించిన స్వాతంత్ర సమరయోధుడు ఆజాది హిందూ ఫౌండేషన్ స్థాపించి భారతదేశానికి తనకంటూ సైనిక రక్షణ సైన్యాన్ని ఏర్పాటు చేసిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని గుర్తు చేశారు. అలాంటి మహనీయుని జయంతి వేడుకలు రాబోయే యువతరానికి మార్గదర్శక ఎంచుకొని ముందుకు నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, యనగండ్ల నరేందర్,పల్నాటి భాస్కర్, బండి ప్రదీప్, నీలం లత ,విష్ణుమూర్తి ఎర్రవల్లి ప్రవీణ్, నీలం రాము, ఇదిగాని మల్లేష్ యాదవ్ ,మల్లేష్ రొయ్యపల్లి రవి ,బిక్షపతి ప్రియాంక, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఆర్‌సి కొండపాక మండల అధ్యక్షునిగా పాలడుగు బాల్ రెడ్డి

## నియామక పత్రాన్ని అందజేసిన – జిల్లా అధ్యక్షులు



కొండపాక మేజర్ న్యూస్ : జాతీయ మానవ హక్కుల కమిటీ ఆదేశాల మేరకు కొండపాక మండల అధ్యక్షులు గా పి బాల్ రెడ్డి ని, నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బద్దిపడిగ నర్సింహా రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఎన్ హెచ్ ఆర్ సి సంస్థ అవినీతి అక్రమాలపై రాజీలేని పోరాటం, లీగల్ ప్రొసీజర్ తో మానవ హక్కుల ఉల్లంఘనను నిరోధించడానికి నిస్వార్ధంగా పని చేస్తుందన్నారు. తధనంతరం నూతనంగా ఎన్నికైన పాలడుగు బాల్ రెడ్డి మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమకు ఈ పదవి ఇచ్చిన నేషనల్ చైర్మన్ యాసీన్, మరియూ రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డి కి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బద్దిపడిగ నర్సింహా రెడ్డికి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఉయ్యాలా అశోక్ కి, కొమురవెల్లి మండల అధ్యక్షులు బోడుగం కృష్ణా రెడ్డి కి, తెలంగాణ రాష్ట కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్ హెచ్ ఆర్ సి సంస్థలో సభ్యునిగా పేద ప్రజల పక్షాన ముందుండి, జిల్లా అధ్యక్షునికి ఎల్లవేళలా సహకరిస్తూ సంస్థ నియమ నిబంధనలకు లోబడి పని చేస్తామన్నారు.

# వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



కొండపాక, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుద్దడ గ్రామంలో చారిత్రక శైవ క్షేత్రం స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మో బిలత్సవాల కరపత్రాన్ని ఆలయ ప్రాంగణంలో ట్రస్ట్ పాలకమండలి సభ్యుల చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ.. ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే జాతర మహోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం చేశామని తెలిపారు. ఫిబ్రవరి 5, 6 , 7 తేదీలలో జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. చివరి రోజు ఏడవ తేదీన శివపార్వతుల కళ్యాణం నిర్వహించిన అనంతరము మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో, కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్,, ట్రస్ట్ సభ్యులు నర్రా రాఘవరెడ్డి, నూనె కుమార్ యాదవ్, మంచాల కృష్ణమూర్తి, అమిరిశెట్టి వెంకటేశం, వెంకటరమణ, దేశాయిరెడ్డి, గోనె శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు పంజా అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట రూరల్ మేజర్ న్యూస్: సూర్య నూతన క్యాలెండర్ సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల కోసం నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి వారధిగా సూర్య పత్రిక పనిచేస్తుందన్నారు. ఆయన తో పాటు అడిషనల్ కలెక్టర్ గరీమ అగ్రవాల్ సూర్య క్యాలెండర్ ను అందుకున్నారు.

# సూర్యదినపత్రిక నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్సై సి.హెచ్ తిరుపతి



కోహెడ మేజర్ న్యూస్: సూర్యదినపత్రిక 2024 క్యాలెండర్ ను కోహెడ పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఆవిష్కరించారు. కోహెడ మండల పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై తిరుపతి చేతిలో మీదగా సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించి. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు సూర్య దినపత్రిక మరింత చేరువ కావాలన్నారు సూర్య యజమానికి, రిపోర్టర్లకు ఎస్సై తిరుపతి శుభాకాంక్షలు తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో.. సూర్య జర్నలిస్ట్ లు వట్టిపల్లి శ్రీనివాస్ రెడ్డి,గుర్రాల రాజేందర్ రెడ్డి,పాము నాగరాజు, పెడిమల సంతోష్,వేల్పుల సంపత్,ఆవుల మల్లేష్,దయ్యాల మహేందర్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ :. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరం పేటలో నేతాజీ లసుభాష్ చంద్రబోస్ విగ్రహానికి మంగళవారం పెద్ద శంకరంపేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ ఆర్ వి ఎస్ సంస్థ అధ్యక్షుడు గంగారెడ్డి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలు గురించి పలువురు కొనియాడారు.. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వీణా సుభాష్ గౌడ్... మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధుసూదన్.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి ప్రధాన కార్యదర్శి జనార్ధన్.. ఆర్ వి ఎస్ స్వచ్ఛంద సంస్థ బాధ్యులు.. నాయకులు మైసయ్య . హరికిషన్. గాండ్ల సంగమేశ్వర్.. రాందాస్ నాగరాజు సాయిలు యాదగిరి.. మల్గొండ చంద్రశేఖర్ పల్లెబోయిన మాణిక్యం తదితరులు పాల్గొన్నారు..

# సుభాష్ చంద్రబోస్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

## సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మేజర్ న్యూస్, నంగునూర్:–దేశ స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిన సుభాష్ చంద్రబోస్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి గౌడ్ అన్నారు. స్వాతంత్ర సమరయోధులు ఆజాద్ హింద్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మంగళవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర సమరంలో పోరాడిన తీరును విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# భద్రకాళి సేవ సవితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; అయోధ్యలో రామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పట్టణంలో రాఘవేంద్ర కాలనీలో ఉన్న చెన్నకేశవస్వామి మరియు ఆంజనేయస్వామి మందిరంలో భద్రకాళి సేవ సమితి స్థాపకుడు వడ్ల కిట్టు మరియు సభ్యుల ఆధ్వర్యంలో హనుమాన్ మందిరంలో అయోధ్యలో రామ్ లల్లా బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఘనంగా చెన్నకేశవ స్వామి మరియు హనుమాన్ మందిరంలో పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం





నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచం, భారత దేశం,రాష్ట్రాలు, జిల్లాలు, గ్రామాలలో అంతా రామమయం జగమంతా రామమయం అనే నినాదం తప్ప ఇంకా ఏది వినిపిస్త లేదు, గాన భజన కార్యక్రమాన్ని నిర్వహించాము, భారతదేశ ప్రజల 500 సంవత్సరాల నిరీక్షణ ఫలితమే ఈ రామ మందిరం నిర్మాణం, దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రపంచ దేశాలు గర్వపడే విధంగా ప్రపంచంలో మూడో వింతగా అయోధ్యలో రామ మందిరని నిర్మించారు జనవరి 22న రామ్ లల్లా బలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేసి గర్భగుడిలో కొలువ తీర్చారు, ప్రతి గ్రామంలో యువత ముందుకు వచ్చి రాములవరి అక్షింతలు ఇంటింటికి పంపించారు , ఈరోజు మా కుటుంబ సభ్యులు మా గ్రామ పెద్దల కుటుంబ సభ్యులతో హనుమాన్ మందిరంలో ఘనంగా పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి, 600 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించాముఅని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రకాళి సేవ సమితి స్థాపకుడు వడ్ల కిట్టు, నాయకోటి చందు, కృష్ణ, మల్లేశం, ఐలేష్ యాదవ్, లక్క దొడ్డి రాములు, రామ్ పంతులు, పవన్ చారి, హరిశంకర చారి, మాణిక్ ప్రభు, మనీ ముదిరాజ్, యువత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామ శివారులోని మోయాతుమ్మెద వాగు నుంచి ఇసుకను అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేందర్ రెడ్డి మంగళవారం పేర్కొన్నారు.

# సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధక్షురాలికి ఘనంగా సన్మాణించిన పులిమామిడి రాజు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షులైన గోదావరి అంజిరెడ్డి గార్లను ప్రమాణ స్వీకార మహోత్సవ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించిన సంగారెడ్డి బీజేపీ అసెంబ్లీ నియోజక వర్గం ఇంచార్జ్ పులిమామిడి రాజు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు . ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఓదెల మాణిక్ రావ్, కన్వీనర్ పోచారం రాములు, జిల్లా బీజేవైఎం ప్రెసిడెంట్ పవన్, గొర్లేల లింగం, శ్రీశైలం, నక్కల శ్రీనివాస్, తిర్మల్, జిల్లా జనరల్ సెక్రటరీ రాకేష్, మనోజ్, లక్ష్మణ్, బీజేపీ సోషల్ మీడియా ఇంచార్జ్ అజయ్, పీఎంర్ యువసేన అధక్షులు కర్చర్ల హరీష్ కుమార్, రాగం అనిల్, నల్ల సాయి, తాలెల్మ రమేష్, మునిపల్లి రమేష్, చిన్న, వెంకట్, సుభాన్, మాతే శ్రీనివాస్, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.



# ఈ నెల 27వ తేదీన జిల్లాలోని యువతీ యువకుల కోసం మెగా జాబ్

## యువజన మరియు క్రీడల అధికారి నాగరాజు

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; చైర్మన్ తెలంగాణ రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ అనుమతితో ఈ నెల 27వ తేదీన జిల్లాలోని యువతీ యువకుల కోసం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు యువజన మరియు క్రీడల అధికారి నాగరాజు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి 66 కంపెనీల ప్రతినిధులు సుమారు నాలుగువేల ఖాళీలతో ఇందులో పాల్గొనబోతున్ననీ,విద్యార్హతలు :5వ తరగతి నుండి పీజీ వరకు. వయస్సు :18 నుండి 30 వరకు.స్థలం: వైస్రాయ్ గార్డెన్ మెదక్ పట్టణం సమయం: 8:00 గంటల నుండి. కావున ఆసక్తిగల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువజన మరియు క్రీడల శాఖ అధికారి నాగరాజు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా పత్రికలు

## -సూర్య క్యాలెండర్ అవిష్కరించిన ఎమ్మెల్యే సత్యనారాయణ

బెజ్జంకి,సూర్యన్యూస్: ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పత్రికలు అధికారులకు, పాలకులకు వారధిగా పని చేయాలని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ నియోజకవర్గ ప్రజా భవన్ యందు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి 'సూర్య' దినపత్రిక 2024 క్యాలెండర్ అవిష్కరించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,యూత్ మండలాధ్యక్షుడు మంకాల ప్రవీణ్,నాయకులు రంగోని రాజు,శెట్టి రాజు,కత్తి రమేశ్,శానగొండ శరత్,పర్శ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రోటోకాల్ సమస్యలు సృష్టించకండి

## ఇంటెలిజెన్స్ చీఫ్ కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు మేజన్ న్యూస్ ; ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు మారడం సహజమని, ఈ నేపథ్యంలో రాజ్యాంగబద్ధంగా కల్పించిన ప్రోటోకాల్ హక్కును సైతం ఉల్లంఘిస్తూ ఎలాంటి రాజ్యాంగ పదవులు లేని అధికార పార్టీ నాయకులు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, దీని మూలంగా రాజకీయ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నాయని.. ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ఇంటలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వివిధ అంశాలను ఆయన డిజిపి దృష్టికి తీసుకువచ్చారు. అధికారిక కార్యక్రమాల పర్యటనలో పోలీస్ ఎస్కార్ట్ ను తొలగించడం.. అధికార పార్టీ నుండి పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి.. ప్రభుత్వ అధికారిక సమావేశాల్లో ప్రోటోకాల్ కు విరుద్ధంగా పాల్గొనడం. తదితర చర్యల మూలంగా నియోజకవర్గంలో శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని ఆయన ఫిర్యాదు చేశారు. వెంటనే పై అంశాలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తో పాటు నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి, దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి దామోదర

అందోల్ మేజర్ న్యూస్ : నూతన సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం ఆవిష్కరించారు. జోగిపేట పట్టణంలో పర్యటనలో ఉన్న మంత్రి, అందోల్ జోగిపేట మున్సిపాలిటీ కౌన్సిలర్ చిట్టిబాబు ఆయన చేతుల మీదుగా నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, హరికృష్ణ గౌడ్, రంగ సురేష్, శివశంకర్, రేఖా ప్రవీణ్ లు పాల్గొన్నారు.



సూర్య

బుధవారం
24 జనవరి 2024

# ఆహారభద్రత కోసం... అందరూ కలిసి

## ఆహార భద్రత .. అవగాహన.. అంశాలలో రెస్టారెంట్ నిర్వాహకులకు శిక్షణ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఆర్ఎఐ) హైదరాబాద్ చాప్టర్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) ఆహారభద్రతా విభాగం, ఎఫ్ఎస్ఎఐకి చెందిన ఫోస్టాక్ (ఎఫ్ఒఎస్టిఎసి) లతో కలిసి ఆహార భద్రత శిక్షణ, అవగాహన.. అంశాలలో రెస్టారెంట్ నిర్వాహకులకు బేగంపేట లోని ఐహెచ్ఎం శ్రీ శక్తిలో అవగాహనశిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. దశలవారీగా జరుగనున్న ఈ శిక్షణా కార్యక్రమాలకు సంబంధించిన మొదటి సెషన్లో శానిటరీ హైజీనిక్ పద్ధతులపై 100 మంది ఫుడ్ హ్యాండ్లర్ల శిక్షణ అందించారు. శిక్షణలో నగరానికి చెందిన 40కి పైగా బ్రాండ్ల సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి (ఆరోగ్య ) విభాగ అధికారి బాలాజీ రాజు మాట్లాడుతూ ఎఫ్ఎస్ఎస్ఎఐకు చెందిన ఫోస్టాక్ శిక్షణా కార్యక్రమం అమలు చేయడంలో, రెస్టారెంట్ పరిశ్రమకు చెందిన ఆహార నిర్వహణదారులకు శిక్షణ ఇవ్వడం ద్వారా గ్రేటర్ పరిధిలో ఆహార భద్రతను మెరుగుపరచడానికి ఎన్ఆర్ఎఐ హైదరాబాద్తో కలిసి పని చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఎఐ హైదరాబాద్ చాప్టర్ ప్రెసిడెంట్ సంపత్ తుమ్మల మీడియాతో మాట్లాడుతూ స్థానికంగా ఆహారభద్రత ప్రమాణాలు పెంపొందించే ధృాఎష్ట్యా హైదరాబాద్ చాప్టర్ సభ్యులకు ఈ శిక్షణాతరగతులు ఉచితంగా అందిస్తామని తెలిపారు. అదే సమయంలో ఎన్ఆర్ఏఐ హైదరాబాద్ చాప్టర్కు చెందిన రెస్టారెంట్ యజమానులు తమ సిబ్బందికి ఈ శిక్షణను తీసుకోవడం తప్పని సరన్నారు. జిహెచ్ఎంసి ఆరోగ్య విభాగ ప్రతినిధులు, ఫోస్టాక్ (ఎఫ్ఒఎస్టిఎసి ) ఎఫ్ఎస్ఎస్ఎఐ అధికారి సుదర్శన్ రెడ్డి కూడా హాజరైన అవగాహన కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న పులువురు ఫుడ్ హ్యాండ్లర్లకు ఫోస్టాక్ ధృా ఎవీకరణ సర్టిఫికెట్స్ను అందజేశారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ దేశ డైమండ్ ట్రైనర్ డాక్టర్ పురుషోత్తం ఆధ్వర్యంలో ఎన్ఆర్ఎఐ హైదరాబాద్ చాప్టర్ హెడ్ సంపత్ తుమ్మల, ఎన్ఆర్ఎఐ నేషనల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు ఫ్యూజన్ 9 నిర్వాహకులు శంకర్ కృాఎష్ణమూర్తి, ఎన్ఆర్ఎఐ నేషనల్ మేనేజ్మెంట్ కమిటీ మెంబర్ ఎన్ఆర్ఎఐ చాప్టర్ సెక్రటరీ సేజ్ ఫార్మ్ కేఫ్ నిర్వాహకులు కవితా మంత, ఎన్ఆర్ఎఐ చాప్టర్ జాయింట్ సెక్రటరీ యుఫోరియా బేకరీ నిర్వాహకులు ఫైసల్ తయబ్బాలిలు సెషన్ పాలుపంచుకున్నారు.

## ఉస్మానియా మెడికల్ కాలేజీ (ఓఎంసీ) ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళా రెడ్డి స్వచ్ఛంద పదవీ విరమణ

ఉస్మానియా మెడికల్ కాలేజీ (ఓఎంసీ) ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళా రెడ్డి స్వచ్ఛంద పదవీ విరమణ





హైదరాబాద్, 23 జనవరి 2024: ఉస్మానియా మెడికల్ కాలేజీ (ఓఎంసీ) ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళా రెడ్డి స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారు. ఈ సందర్భంగా పూలతో అలంకరించిన రథంపై డాక్టర్ శశికళను ఊరేగించారు. దీంతో విద్యార్థులు డప్పుల దరువులతో చేసిన హడావిడితో ఆ వాతావరణం కోలాహలంగా మారింది. 'ధన్యవాదాలు మేడమ్' 'లవ్ యూ మామ్' అంటూ విద్యార్థులు మేడమ్ పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ముప్పై రెండేళ్ళ ప్రభుత్వ సర్వీసులో కళాశాల అభివృాఎద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ డాక్టర్ శశికళ వంటి అంకితభావం గల వ్యక్తులను చూడటం అరుదన్నారు. ఐదున్నర సంవత్సరాల ప్రస్థానంలో కళాశాల మౌలిక సదుపాయాలకు అవిశ్రాంతంగా సహకరించారని తెలిపారు. ఓఎంసీ ప్రాంగణంలో అంతర్గత రోడ్లు, వ్యాయామశాల, క్యాంటీన్, బ్యాంక్,బ్యాడ్మింటన్ కోర్ట్ తదితర అనేక సౌకర్యాలను కల్పించడంలో ఆమె వ్యక్తిగత వనరులను కూడా ఉపయోగించారని పేర్కొన్నారు. ఆమె అచంచలమైన నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు. కళాశాల రేటింగ్ను పెంచడానికి తీవ్రంగా ప్రయత్నించారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శశికళా రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకోవడానికి గల కారణాలను వివరించారు. ప్రభుత్వ సేవలో బ్యూరోక్రాటిక్ రెడ్ టేపిజం విధించిన పరిమితులను వివరించారు. వీఆర్ఎస్ తీసుకొని, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను కొనసాగించే అవకాశం కల్పించినందుకు కృాతజ్ఞతలు తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థుల నుంచి వచ్చిన ప్రేమాభిమానాలకు పులకించిపోయారు. అందరికీ కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె భర్త, అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ బ్యూరోక్రాటిక్ సవాళ్లను నావిగేట్ చేయడంలో ఆమె ధృాఎఢత్వం ఎనలేనిదన్నారు. ఉస్మానియా వైద్య కళాశాలకు డాక్టర్ శశికళ చేసిన సేవలు అపారమన్నారు. ఈ సందర్భంగా హరిచందన అనే విద్యార్థిని మాట్లాడుతూ 'అమ్మా, మీరు ఈ రోజు స్టేజ్పై నుంచి వెళ్లిపోతుంటే, ఈ కాలేజీలో కొంత భాగం, మా హృాఎదయాల్లో కొంత భాగం వెళ్లిపోతున్నట్లు అనిపిస్తుంది' అని అన్నారు. ఈ సందర్భంగా సాయి దినేష్ రెడ్డి మాట్లాడుతూ ఉస్మానియా చరిత్ర పుస్తకంలో డాక్టర్ శశికళా రెడ్డి మామ్ అద్భుతమైన అధ్యాయాన్ని లిఖించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2017 బ్యాచ్కి చెందిన డాక్టర్ మురళీకృాఎష్ణ మాట్లాడుతూ 'శిలని ఒక శిల్పి భగవంతునిగా తీర్చిదిద్దినట్లే అమ్మా మీరు మమ్మల్ని విలువైన వైద్యులుగా తీర్చిదిద్దారు' అని అన్నారు.

## జిల్లాలోని శిశు సంరక్షణ కేంద్రాల్లోనున్న పిల్లలకు కావల్సిన సర్టిఫికెట్ల కేంద్రాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని శిశు సంరక్షణ కేంద్రాల్లో ఉన్న పిల్లలకు అవసరమైన కుల,జనన,ఆధార్,సదరం,ఆర్ఫాన్,సర్టిఫికేట్లను త్వరగా జారీ చేయాలనే ఉద్దేశ్యంతో హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా 8 కేంద్రాలను ప్రత్యేకంగా చేర్పాటు చేయడం జరిగిందని,ఈ కేంద్రాలు సోమవారంనుంచి ఈనెల 27వ తేదివరకు యూసుఫ్గూడలోని శిశు విహార్లో సర్టిఫికేట్ల జారీకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రానికి హైదరాబాద జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి విచ్చేసి లాంఛనంగా జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ చాలా మంది పిల్లలకు ఇప్పటివరకు జనన,కుల,ఇతర సర్టిఫికేట్లు లేవని,సర్టిఫికేట్లజారీకోసం సంబంధిత శాఖల అధికారులతో ఈ కేంద్రాల్లో టీమ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, మనం జారీచేసే సర్టిఫికెట్లు చాలా విలువైనవని, దానిపై మనమందరం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి,త్వరగా జారీ చేయాల్సిన అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి,ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఆయన చెప్పారు. తానే స్వయంగా సర్టిఫికెట్ల జారీని పర్యవేక్షించి, త్వరగా జారీ చేయడానికి అధికారులకు తగిన సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు కలెక్టరు మధుసూదన్,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో రవికుమార్, జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్రావు,జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఆశన్నతోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 'గాంధీ'లో జేబుదొంగలతో రోగుల పరేషాన్

–ముషీరాబాద్,మేజర్న్యూస్ : గాంధీ హాస్పటల్కు పేదలు,మధ్యతరగతి వారు వైద్యం కోసం వెళ్తుంటారు.మూల్గే నక్కపై తాటిపండుపడ్డ చందాన అసలే పేదలు...వారి జేబులు ,తెచ్చుకున్న కవర్లలో మనీ బ్యాగులు కొట్టేస్తున్న జేబుదొంగలు పెరిగారు.జేబుదొంగలు వైద్యంకోసం క్యూల్లో నిల్చున్న వారి నుండి డబ్బులు కొట్టేస్తున్నవైనం బాధకల్గిస్తుంది.ఆందోళన కల్గిస్తుంది.సీసీ కెమెరాల్లో చూడమని రోగులు కోరుతున్నా సిబ్బంది నిర్లక్ష్యంగాసమాధానం ఇవ్వడం దారుణమని బాధితులు వాపోతున్నారు.అసలే గాంధీ హాస్పటల్.ఎక్కడ ఏ సేవలు అందుతున్నాయో తెలియక,వైద్యం కోసం ఆరాపడుతున్న రోగులు అయోమయంలో ఉన్న సందర్భంలో వారు తెచ్చుకున్నకవర్లను కట్చేసి,లేదాపర్సులు దొంగిలించి దొంగలు రోగులను కొల్లగొడ్తున్నారు.పైసలు లేక ఉచిత వైద్యానికి వచ్చిన రోగులు జేబులు గుల్లై లబోదిబో మంటున్నవైనం గాంధీ హాస్పటల్లో కన్పిస్తుంది.అధికారులు తగు నిఘా, రక్షణ కల్పించాలని బాధితులు కోరుతున్నారు.

## చర్లపల్లిలో ఘనంగా నేతాజీ 127వ జయంతి వేడుకలు



కాప్రా,మేజర్న్యూస్ : దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర ఎంతో విలువైనదని కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు మెట్టు మన్మోహన్ రెడ్డి అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి సందర్భంగా మంగళవారం చర్లపల్లి డివిజన్ పెద్ద చర్లపల్లి బస్టాప్ లో సుభాష్ చంద్రబోస్ విగ్రాహానికి పార్టీ నాయకులతో పాటు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ బ్రిటీష్ సైన్యాన్ని ధైర్యంగా ఎదురుకుని దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. దేశం కోసం యువతతో ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసి పోరాడిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు యాదగిరి, బి, అనంద్ రాజుగౌడ్, ఎమ్, మల్లేష్, బి, ప్రేమ్ కుమార్ గౌడ్ గౌడ్, బి.అబినయ్, శివగౌడ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్న్యూస్ : కొమురవెల్లి మల్లన్న స్వామి ఉత్సవాల్లో భాగంగా కొండ పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో సోమవారం హైదరాబాద్ సిటీ అంబర్ పేట కి చెందిన బోయిన సాయి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాదవుల ధూం ధాం కార్యక్రమానికి చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ , ఆల్ యాదవ్ ఉమెన్ ఫ్రంట్ చైర్ పర్సన్ బొంతు శ్రీదేవి యాదవ్ హాజరయ్యారు . ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు..

## సీసి రోడ్డు అభివృద్ధి పనులకు మాగంటి గోపీనాథ్ శంకుస్థాపన



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని సుల్తాన్నగర్లో 24.5 లక్షల నిధులతో చేపట్టనున్న సీసి రోడ్డు నిర్మాణ పనులకు బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష్యులు, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ బస్తీ కాలనీలుగా అభివృద్ధి చెందాలన్న సంకల్పముతో కార్యచరణలు రూపొందించి కొత్త వాటర్ పైప్లైన్, సీసి రోడ్ల నిర్మాణం అలాగే నాలాల అభివృద్ధి పనులకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ శాఖ డీఈ రామచందర్ రాజు, వర్క్స్ ఇన్స్పెక్టర్ శుఖర్, పార్టీ డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ, నేతలు జావిద్, మజర్, రహీం, ఫజల్, వహీద్, అజీం, సర్దార్, శ్రీకాంత్, బాలకృష్ణ, మహిళా నాయకురాలు కళ్యాణి, ఉష , సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## హొవార్డ్ డెలాఫీల్డ్ ఇంటర్నేషనల్ గేమ్‌చేంజర్స్ 2024లో డిజిటల్ గేమ్‌ల జీవితాన్ని మార్చే శక్తి ప్రదర్శన

హైదరాబాద్: మేజర్ న్యూస్: హోవార్డ్ డెలాఫీల్డ్ ఇంటర్నేషనల్, ప్రవర్తనా అంతర్దృష్టులు, వాణిజ్య నైపుణ్యం మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను సమగ్రపరిచే ఒక మహిళ యాజమాన్యంలోని మార్గదర్శక బృందం, జనవరి 18న న్యూ ఢిల్లీలోని ది క్లారిడ్జ్లో గేమ్చేంజర్స్ 24ని నిర్వహించింది. ఈ మైలురాయి ఈవెంట్ యూసైడ్ నిధులతో అవార్డ్-విన్నింగ్ గేమ్, గో నిషా గో, 15-19 ఏళ్ల వయస్సు గల బాలికలలో వారి పూర్తి సామర్థ్యాన్ని గ్రహించేందుకు వారిలో జ్ఞానం, ప్రవర్తనలను రూపొందించడంలో గణనీయమైన ప్రభావాన్ని చూపింది. గేమ్లో తల్లిదండ్రులతో చర్చలు, ఋతుస్రావం, సమ్మతి, గర్భనిరోధకం, ఆహ్లాదకరమైన మరియు ఇంటరాక్టివ్ మార్గంలో ముందస్తు వివాహాన్ని ఆలస్యం చేసే ఐదు స్థాయిలు ఉన్నాయి. ఈ అధ్యయనం పాట్నా, జైపూర్, ఢిల్లీలో సుమారు 2000 మంది బాలికలను చేర్చుకుంది. ఈ ప్రాంతాలు బాల్య వివాహాలు, గర్భం యొక్క అధిక రేట్లు ఉన్న ప్రాంతాలను సూచిస్తాయి, ఇది బాలిక విద్య, వృత్తి మరియు జీవిత సామర్థ్యాలకు అంతరాయం కలిగించవచ్చు. హెచ్డిఐ సహ-వ్యవస్థాపకురాలు, జార్జ్ మాసన్ యూనివర్శిటీ ప్రొఫెసర్ మరియు గో నిషా గో వెనుక ఉన్న దూరదృష్టి గల డాక్టర్ సుసాన్ హోవార్డ్ ఇలా పంచుకున్నారు, మొత్తం టేక్అవే ఏమిటంటే, సరదాగా మరియు ఇంటరాక్టివ్ గేమ్లు సవాలు లేదా తపన ద్వారా నేర్చుకోవాలనే ప్రేరణ, కోరికను సక్రియం చేయగలవు. , 'పుష్-పుల్' వైరుధ్యాలను అనుకరించండి, సురక్షితమైన స్థలంలో ఎంపికలను అనుభవించడానికి ఆటగాళ్లను అనుమతించండి. అంతేకాకుండా, గేమ్లలోని వనరులను అన్వేషించడానికి, నిజ జీవితంలో ఉపయోగించడానికి ఉత్పత్తులు మరియు సేవలను ప్రయత్నించడానికి గేమ్లు ఆటగాళ్లను ప్రేరేపించగలవు. చివరగా, గేమ్లు 'రీప్లే' ఎంపికతో గేమ్లోని విజయాలు మరియు వైఫల్యాల ద్వారా నిజ జీవితంలో విశ్వాసాన్ని ప్రేరేపించగలవు. భారతదేశపు కంట్రీ డైరెక్టర్ కవితా




అయ్యగారి, గో నిషా గో గూగుల్ ప్లే స్టోర్లో ఉచితంగా లభిస్తుంది మరియు జూలై 2022లో ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు 300,000 డౌన్లోడ్లతో దాని ప్రజాదరణ పెరిగింది. ఇది ప్రస్తుతం ప్లే స్టోర్లో 4.5 వినియోగదారుల రేటింగ్ను కలిగి ఉంది, ఇది దాని ఆకర్షణీయమైన, ప్రభావవంతమైన కంటెంట్కు నిదర్శనం. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలోని నేషనల్ హెల్త్ మిషన్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ జోయా అలీ రిజ్వీ మాట్లాడుతూ, గో నిషా గో అనేది యుక్తవయస్సు, యువకులను మించిన జ్ఞానంతో సాధికారత సాధించే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది. వర్చువల్ ప్రపంచం. ఈ జ్ఞానం సానుకూల ప్రవర్తనకు మద్దతు ఇస్తుంది మరియు వారిచే సమాచారం తీసుకునే నిర్ణయం తీసుకుంటుంది.

## శ్రీరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గాల్బవీధి భక్తులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పురానాపూల్‌లోని గాల్బవీ ధిలోగల చారిత్రాత్మకమైన శ్రీ పాండురంగస్వామి దేవాలయంలో అయోధ్యలోని శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంను పురస్కరించుకుని సోమవారం బి.ఆర్.ఎస్. నేత పుస్తే శ్రీకాంత్,అధ్యక్షులు విష్ణు గౌడ్,టి. రంజీత్ సింగ్,సందీప్ గౌడ్,మహేష్ యాదవ్,సాయి గౌడ్,నందులాల్ సింగ్,మహేష్ పునరియా,టి. రాజేందర్ తదితరులు పాల్గొని శ్రీరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక అన్నదాన కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అయోధ్యలో శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ట నిర్మాణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం జియాగూడ ఇమాంపురాలోని శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధి ప్రత్యేకంగా మధిర సత్యనారాయణను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో సంఘం ప్రతినిధులు ఆర్. బాలకిషన్,డి. సంతోఫ్‌కుమార్,డి. లక్ష్మినారాయణ,నవ భారత సంఘం ప్రతినిధులు ఆర్. బాలకిషన్, డి. సంతోష్‌కుమార్,డి .సంతోష్‌కుమార్, డి. లక్ష్మినారాయణ,యం. మహేష్‌బాబు,వై. యాదయ్య,జి. వినయ్‌కుమార్,వి. నర్సింగ్ రావు,ఎం. దర్శాన్ ,సి. నర్సింగ్‌రావు తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లా ట్రోబ్ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన మహీంద్

### సివిల్ ఇంజినీరింగ్లో విద్య, పరిశోధనలను ప్రోత్సహించడానికి ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయం



హైదరాబాద్, మేజర్ న్యూస్: – సివిల్ ఇంజినీరింగ్లో విద్యార్థులకు విద్యా అవకాశాలను పెంపొందించడంలో భాగంగా మహీంద్రా విశ్వవిద్యాలయం, లా ట్రోబ్ విశ్వవిద్యాలయం, ఆస్ట్రేలియా ఒక అవగాహన ఒప్పందం (ఎంఒయు )పై సంతకం చేశాయి. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం విద్యార్థులకు విద్యా అవకాశాలను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది మహీంద్రా యూనివర్శిటీ విద్యార్థులకు లా ట్రోబ్ యూనివర్శిటీలో తమ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం యొక్క చివరి రెండు సంవత్సరాలను పూర్తి చేయడానికి ప్రత్యేకమైన అవకా శాన్ని అందిస్తుంది. ఈ భాగస్వా మ్యంలో భాగంగా, కార్యక్రమంలో పాల్గొనే మహీంద్రా విశ్వవిద్యాలయ విద్యా ర్థులకు లా ట్రోబ్ విశ్వవిద్యాల యం సంవత్సరానికి ఎయుడి 9500 విలు వైన స్కాలర్షిప్లను అందిస్తుంది. మహీంద్రా యూని వర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేదురి మాట్లాడుతూ , సివిల్ ఇంజినీరింగ్ పరిశోధన , ఆవిష్కరణ రంగంలో భావి నాయకులను పెంపొందించే దిశగా మా ప్రయత్నాలలో ఈ ఎంఒయూ ఒక ముఖ్యమైన మైలురాయని అన్నారు. లా ట్రోబ్ విశ్వవిద్యాలయం యొక్క బ్యాచిలర్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ (ఆనర్స్) ప్రోగ్రామ్ ఇంజనీర్స్ ఆస్ట్రేలియాచే గుర్తింపు పొందింది. లా ట్రోబ్ యూనివర్శిటీలో ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ హూస్సామ్ అబుయెల్-నాగా మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం అద్భుతమైన అవకాశాలను తెరిచింది. ఈ రెండు విశ్వవిద్యాలయాలకు విలువైన క్రాస్-కల్చరల్ ఎక్స్ఛేంజ్ మరియు వ్యూహాత్మక భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తుందని అన్నారు. డా. మోనికా కెన్నెడీ, సీనియర్ ట్రేడ్ ఇన్వెస్ట్మెంట్ కమీషనర్ మాట్లాడుతూ మహీంద్రా విశ్వవిద్యాలయం, లా ట్రోబ్ విశ్వవిద్యాలయాల మధ్య ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం భారతదేశం మరియు ఆస్ట్రేలియా మధ్య విద్య , సాంస్కృతిక సంబంధాలను పెంపొందించాలనే నిబద్ధతకు ఉదాహరణ. ఇది విద్య మరియు పరిశోధన సహకారాలకు అవకాశాలను తెరుస్తుంది అని అన్నారు.

## గోడేకిఖబర్‌లో గల శ్రీసంకట హరణ్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అయోధ్యలో శ్రీరాముడి మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంగళ్‌హాట్ గోడేకిఖబర్‌లోగల చారిత్రాత్మకమైన శ్రీ సంకట హరణ్ హనుమాన్ దేవాలయంలో ఆలయ పూజారి అమిత్ వ్యాస్ ఆధ్వర్యంలో సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పురవీధులగుండా పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి అమిత్ వ్యాస్ భక్తులందరికి తీర్థ,ప్రసాదాలను అందజేశారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలను త్వరగా పరిష్కరించాలి : డిఆర్ఓ వెంకటాచారి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలను త్వరగా పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటచారి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటచారి పాల్గొని ప్రసంగిస్తూ ఏప్పటి ఫిర్యాదులను అప్పుడే పరిష్కరించాలని,వివిధ మండలా తహసిల్దార్లతో మాట్లాడి వారి పరిధిల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 27 ఆర్జీలు వచ్చాయని,వాటిలో గృహ నిర్మాణ శాఖకు 15,ఇతర శాఖలకు సంబంధించి 12 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో ఎం.సూర్యప్రకాష్‌తోపాటు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఆగాపురాలోని శ్రీమహదేవ్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కొల్లూరు పవన్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అయోధ్యలో శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంను పురస్కరించుకుని సోమవారం ఆగాపురాలోగల శ్రీమహదేవ్ హనుమాన్ దేవాలయంలో బి.జె.పి. నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి మహా హారతి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అందరికి ప్రసాదాలను అందజేశారు.

## వనస్థలిపురం ఫేస్ - 2లో శ్రీ రామచంద్రమూర్తి ప్రత్యేక పూజా కార్యక్రమం

### పాల్గొన్న కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, కాలనీల వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః లోక కళ్యాణం కోసం అయోధ్యలో అందాల రాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీ రామ అసోసియేషన్ వారి సౌజన్యంతో వనస్థలిపురం ఫేస్ – 2లోని సాయి కృప క్లాత్ సెంటర్ దగ్గర నిర్వహించిన శ్రీ రామ చంద్రమూర్తి ప్రత్యేక పూజా కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, కాలనీల వాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. విశేషంగా హాజరైన భక్తులు ఆ జగదాబిరాముడు వచ్చిన సంరద్భంగా ఐదు దీపాలు వెలిగించి భారీ ఎత్తున బాణా సంచా కాల్చి మళ్లీ దీపావళి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తడకమళ్ల విజయ్‌కుమార్, వనస్థలిపురం డివిజన్ బిజెపి సెక్రటరీ గంగాపురం రామాంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడాలి

## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రభుత్వ భూముల రక్షణకు ఆయా శాఖల అధికారు లందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, మున్సిపల్, రిజిస్ట్రేషన్స్, పంచాయతీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, తదితర శాఖల అధికారులతో ప్రభుత్వ భూముల రక్షణ పై కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కాపాడటం అత్యంత ప్రధాన మైనదన్నారు. ప్రభుత్వ భూముల రక్షణ ప్రథమ బాధ్యత రెవిన్యూ శాఖ దన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మున్సిపాలిటీల పరిధిలో గల ప్రభుత్వ భూములలో ఎలాంటి ఓపెన్ ప్లాట్స్ కు, నిర్మాణాలకు ఇంటి నంబర్లు ఇవ్వకూడదని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. అదేవిధంగా గ్రామపంచాయతీలలో గల ప్రభుత్వ భూములలోనూ అనుమతులు, ఇంటి నంబర్లు ఇవ్వరాదన్నారు. ప్రభుత్వ , ప్రైవేటు భూములలో అనుమతులు లేని నిర్మాణాలు జరగరాదని స్పష్టం చేశారు. అలాంటివి గుర్తించిన ప్రారంభ దశలోనే కూల్చివేయాలన్నారు.

ఏలాంటి ఫిర్యాదులు వచ్చినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఏ రిజిస్ట్రేషన్ చేసిన ముందుగా ఆయా అనుమతులు పరిశీలించాలని, 22-ం రిజిస్టర్ చెక్ చేయాలని, అన్ని డాక్యుమెంట్లను పరిశీలించి, సరిగ్గా ఉన్నప్పుడే రిజిస్ట్రేషన్ చేయాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు సూచించారు.

గ్రామ పంచాయతీ గ్రామ కంఠం, నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేయకూడదని తెలిపారు.ప్రభుత్వ భూములలో ఉన్న ఇంటి నంబర్ల వివరాలు అందించాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు.ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లలో ఏలాంటి నిర్మాణాలు జరగకూడదని స్పష్టం చేశారు. రికార్డులలో ఉన్న ప్రభుత్వ భూమి ప్రభుత్వ భూమి గానే ఉండాలని, రెవిన్యూ రికార్డులలో కరెక్ట్ గా కనిపించాలని, క్షేత్ర పరిధిలో రెవెన్యూ శాఖ ఆదీనంలో ఉండాలన్నారు.జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ తగిన చర్యలు చేపట్టాలన్నారు.తహసిల్దార్ సహకారంతో ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను, గ్రామం వారిగా సర్వేనెంబర్ వారిగా చెక్ చేసి 10 రోజుల లోగా నివేదిక ఇవ్వాలని సూచించారు.జిల్లాలో ఎక్కడా ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.తహసీల్దార్లు భూముల రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు 22-ఏ రిజిస్టర్లో చెక్ చేసుకోవాలని స్పష్టం చేశారు. రెవిన్యూ అనుబంధ శాఖల అధికారులందరూ ప్రభుత్వ భూముల పరిరక్షణకు కంకణ బదులు కావాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, హెచ్ఎండిఏ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, నింజ్ డిప్యూటీ కలెక్టర్లు, సబ్ రిజిస్ట్రార్లు, జిల్లా పంచాయతీ అధికారి, ఆర్డీవోలు, నీటిపారుదల శాఖ అధికారులు, తహసిల్దార్లు, ల్యాండ్ సర్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను వెలుగులోకి తెస్తాం జర్నలిస్టులను కాపాడుకుంటాం...

- తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫోరం (టీ వై జె ఎఫ్)
- సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్మెడ అనిల్ కుమార్




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : జిల్లాలోని మారుమూల గ్రామాల నుండి జిల్లా కేంద్రం వరకు ఉన్న వెలుగులోకి రాని సమస్యలను వెలుగులోకి తెచ్చిఆ సమస్యల పరిష్కారానికి దోహదపడతామని చల్మెడ అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ విలేకరుల సంక్షేమానికి ప్రభుత్వం పటిష్ట ప్రణాళికలు రచించి వాటిని సాకారం చేసే విధంగా ముందుకు సాగాలని అన్నారు. సమస్యలు వెలుగులోకి తేవడానికి జర్నలిస్టులు అహర్నిశలు నిష్పక్షపాతంగా కృషి చేస్తారని అన్నారు. జర్నలిస్టులను చిన్నచూపు చూసిన గత ప్రభుత్వం, ఆ నాయకులు తెరమరుగయ్యారని అందులో జర్నలిస్టుల పాత్ర ప్రధానంగా ఉందని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి సమాచార వ్యవస్థనే అని అన్నారు. ఎక్కడైనా ప్రభుత్వాలకు మార్గ నిర్దేశం చేసేదే జర్నలిజం అని పేర్కొన్నారు. త్వరలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫోరం జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా,యూట్యూబ్ తో పాటు వార పత్రికల జర్నలిస్టులకు ఆహ్వానం పలుకుతున్నామని తెలిపారు. టీ వై జె ఎఫ్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి అని అన్నారు జర్నలిస్టులందరూ సంఘటితమై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తణుగుల జితేందర్ రావు జిల్లాలోని జర్నలిస్టు సోదరులకు పూర్తి సహాయ సహకారాలు అందించడానికి ముందు వరుసలో ఉన్నారని అన్నారు. గ్రామీణ ప్రాంత విలేకరుల సమస్యలపై పోరాడుతామని తెలిపారు. జిల్లాలోనీ మహిళ జర్నలిస్టులను ప్రోత్సహించడంలో తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫోరం ముందు వరుసలో ఉందని,గ్రామీణ స్థాయి నుండి జిల్లా కేంద్రం వరకు అన్ని రంగాల మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక ఆహ్వానం పలుకుతున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆ సంఘం రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్, జిల్లా ఉపాధ్యక్షులు బోయిని శేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి మడపతి రాజశేఖర్, కోశాధికారి చింత శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సంగీత నాగరత్నం సంతోష్ కుమార్ అబ్దుల్ జబ్బర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్‌లో...

# మెరుగైన సేవలు అందించాలి

- అంబులెన్స్ సేవలు వేగంగా అందుకోవాలి.
- ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీ లు పెరగాలి.
- నులి పురుగులు నివారణ తో పిల్లలు ఆరోగ్యం గా ఉంటారు.
- ప్రభుత్వ హాస్పిటల్ లో సిబ్బంది నియామకానికి ప్రపోజల్స్ తయారు చేయండి.

: జిల్లా కలెక్టర్ రాజర్షి షా.





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్,విడియో సమావేశ మందిరంలో మంగళవారం వైద్య అధికారులతో విడి విడి గా జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతు ప్రభుత్వ హాస్పిటల్ సేవలు,సిబ్బంది,డెలివరీ లు ,ఫిబ్రవరి 12 న నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా లోని పిల్లలందరికీ ఫిబ్రవరి 12 న నులిపురుగులు నివారణ కోసం నివారణ టాబ్లెట్స్ వేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ ఆదేశానుసారము, ఎనీమియా ముక్త భారత్ కార్యక్రమం కింద మెదక్ జిల్లాలో ఎనీమియా ముక్త తెలంగాణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, ముఖ్య ఉద్దేశం కిశోర వయసు బాలికల్లో రక్తహీనత నివారించి వారిని ఆరోగ్యవంతులుగా చేయటం, ఈ కార్యక్రమం24 జనవరి 2024 నుంచి 10 ఏప్రిల్ 2024 వరకు( ఆర్ బి ఎస్ కే ) రాష్ట్రీయ బాల్య సురక్ష కార్యక్రమం,మొత్తం (6) టీం ల ద్వారా మెదక్ జిల్లాలో ఉన్న 32,850 మంది పిల్లలకు అన్ని ప్రభుత్వ పాఠశాలలు మరియు జూనియర్ కాలేజీలలో (8 నుండి12 తరగతుల బాలికలు అందరికీ ) పైన పేర్కొన్న 6 ఆర్ బి ఎస్ కే టీం ల ద్వారా యాక్షన్ ప్లాన్ ప్రకారం రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ తక్కువ ఉన్న పిల్లలందరినీ గుర్తించి వారికి మూడు నెలలపాటు బ్లూ( నీలం) కలర్ ఐరన్ మాత్రలు ఇవ్వడం జరుగుతుంది, మరియు దీంతోపాటు ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహారం అయిన ఆకుకూరలు, పప్పుధాన్యాలు, బెల్లము, ఖర్జూర పండ్లు, లివర్, దానిమ్మ పండ్లు, గుడ్లు మొదలగు ఆహారాలు ఎక్కువ మొత్తంలో తీసుకోవాలని తెలియ చేయటం జరుగుతుంది, మరియు స్కూలుకు వెళ్ళని పిల్లలను గుర్తించి వారిని అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేసుకొని వారికి ఐరన్ మాత్రం ఇవ్వడం జరుగుతుంది, మరియు ఐరన్ పెరగడానికి తీసుకోవాల్సిన ఆహారం జాగ్రత్తలు వివరించడం జరుగుతుదన్నారు.ఈ కార్యక్రమం లో డి ఎం అండ్ హెచ్ ఓ చందు నాయక్,విజయ నిర్మల,మాధురి, అలిలా , అరునశ్రీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుభాష్ చంద్ర బోస్ జయంతి



సంగారెడ్డి మేజర్ న్యూస్ : నారాయణ ఖేడ్ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కంగ్టి గ్రామంలో సుభాష్ చంద్ర బోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా బ్రిటిష్ వారిని ఎదిరించిన మహా గొప్ప నాయకుడని, దేశానికి వెన్నుముకలాగ మిలటరీ సైన్యం తయారు చేసి భారత దేశానికి వన్నె తెచ్చిన మహనీయుడని ఎఎస్ఐ. నర్సింలు అన్నారు. యువత ఆయన అడుగు జాడల్లో నడువాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కంగ్టి మండల సుభాష్ చంద్ర బోస్ యూత్ అద్యక్షులు మడపతి కాశీనాథ్, రాజు సేట్, గంపని నాగేష్ తదితరులు పాల్గొన్నారు.